మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 07-08-2025 | సంపుటి : 14 | సంచిక :62 | పేజీలు :8 | వెల : 3 రూ |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| RangaReddy | Thursday | 07-08-2025 | Volume :14 | Issue:62 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## బీసీ రిజర్వేషన్లతో బీజేపీకి సంబంధం లేదు.



ఢిల్లీ : నగరంలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న బీసీ ధర్నాపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. జంతర్‌మంతర్‌లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేందుకు.. గాంధీ కుటుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ సభ పెట్టుకున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ దే బాధ్యత.. సీఎం రేవంత్ రెడ్డి 31 నిమిషాల ప్రసంగంలో.. 50 శాతం కంటే ఎక్కువ సమయం రాహుల్, సోనియా జపం చేయడానికే సరిపోయిందని కిషన్ రెడ్డి విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారు.. దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ దే అని ఆయన ఉద్ఘాటించారు. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు.కామారెడ్డి డిక్లరేషన్ సంగతేంటి.. కాంగ్రెస్ ప్రభుత్వం అది చేయలేక.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తామంటే చూస్తు ఊరుకోమని కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. చట్టపరమైన, న్యాయపరమైన ప్రణాళిక లేకుండా.. కామారెడ్డి డిక్లరేషన్‌ను రాహుల్ గాంధీ ప్రకటించారని గుర్తు చేశారు. 18 నెలలు గడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న అంశాల అమలు ఊసెత్తడం లేదని ఆయన ప్రశ్నించారు.

విమర్శల జల్లు..

ప్రధాని నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి విమర్శిస్తే.. అది ఆకాశం మీద ఉమ్మేయడమే అని కిషన్ రెడ్డి విర్శించారు. వివిధ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి కానీ ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. రజకులు, గౌడ్లు.. ఇలా ఏ ఒక్క బీసీ వర్గాన్ని వదలకుండా అందరినీ కాంగ్రెస్ నిట్టనిలువునా మోసం చేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే.. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత బయటవడుతుందని నిర్వహించడం లేదన్నారు. రిజర్వేషన్ల పేరుతో

2 లో

# బీసీ బిల్లుకు కేంద్రం ఆమోదించాలి



ఢిల్లీ: తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. బిల్లు ఆమోదం కోసం నినాదాలు చేస్తూ.. జంతర్ మంతర్ వద్ద బైఠాయించారు.ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు.బీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే.. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా.. అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపెట్టారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్‌గా సర్వే చేసినట్లు చెప్పుకొచ్చారు. బిల్లు అమలు అయితే.. 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే అని డిమాండ్ చేశారు. ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు భట్టి చెప్పారు.బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భట్టి మండిపడ్డారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరగకుండా.. బీజేపీ నాయకులు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని భట్టి విమర్శించారు.

## నిర్మలా సీతారామన్‌కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి..



ఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపుపై పునరాలోచన చేయాలని నిర్మలా సీతారామన్‌ను కోరినట్లు మంత్రి తెలిపారు.ముడి పామాయిల్‌పై 2018లో 44 శాతం ఉన్న దిగుమతి సుంకాన్ని 27 శాతం వరకు తగ్గిస్తూ.. వచ్చారని మంత్రి తుమ్మల వివరించారు. ఇటీవల 27.5 శాతం నుంచి 16.5 శాతానికి సుంకం తగ్గించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సుంకాల తగ్గింపు ప్రభావం తెలంగాణ ఆయిల్ పామ్ రైతులపై తీవ్రంగా పడుతుందని చెప్పుకొచ్చారు.దేశంలో అత్యధికంగా తెలంగాణలో 78,870 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగవుతోందని మంత్రి తుమ్మల తెలిపారు. 56,231 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది మరో 50 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగుకు 18,185 మంది రైతులు ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వివరించారు. తిరిగి 44 శాతం దిగుమతి సుంకం విధించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పై కవిత విసుర్లు...



హైదరాబాద్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని ఎమ్మెల్సీ కవిత విమర్శలు చేశారు. ఇవాళ(బుధవారం) తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు. జయ శంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారని స్మరించుకున్నారు ఎమ్మెల్సీ కవిత. జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేక సార్లు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలని జయశంకర్ సార్ చెప్పే వారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు ఎమ్మెల్సీ కవిత.జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల

2 లో

## 6 లక్షల కొత్త రేషన్‌కార్డులు

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు లక్షల మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, తద్వారా 24 లక్షల మందికి లబ్ధి చేకూరనుందని ఐటీ శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. పేద ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వం తమదని, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తు ముందుకు సాగుతున్నామన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ ఆరాంఘర్ చౌరస్తాలోని మెట్రో కన్వెన్షన్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు మండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, రంగారెడ్డి కలెక్టర్ సి. నారాయణరెడ్డితో కలిసి ఆయన కొత్త రేషన్‌కార్డులు అందజేశారు. ఈ నియోజకవర్గంలో సుమారు 10 వేల మందికి కొత్త రేషన్ కార్డులివ్వనున్నట్లు శ్రీధర్ బాబు తెలిపారు. నియోజకవర్గంలో రేషన్ కార్డులలో కొత్తగా 24,967మంది పేర్లను చేర్చామని తెలిపారు.బీఆర్ఎస్ హయాంలో మీ సేవా కార్యాలయాలు, మండల రెవెన్యు ఆఫీసులు, రేషన్ కార్డు అధికారుల కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా కూడా రేషన్ కార్డు లు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. రేషన్‌కార్డు ఉండటం సమాజంలో ఓ గుర్తింపు అని ఆరోగ్యశ్రీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రధాన ఆధారం అని అన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వనజాత, చేవెళ్ల ఆర్డీవో వెంకట్‌రెడ్డి, రాజేంద్రనగర్ తహసీల్దార్ బి.రాములు, ఏఎస్‌ఓ పుల్లయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌పై బాలరాజు సంచలన వ్యాఖ్యలు





నాగర్ కర్నూలు, ఆగస్ట్ 06: బీఆర్ఎస్‌ను వీడిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు.. ఆ పార్టీపై సంచలన వ్యాఖలు చేశారు. బుధవారం నాగర్ కర్నూలులో గువ్వల బాలరాజు విలేకర్లతో మాట్లాడుతూ.. అసమర్థ నాయకత్వం కుట్రలు చేసి తనను ఓడించిందంటూ బీఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు. అన్యాయాన్ని ఎదిరించే పాత్రను ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ పోషించడం లేదన్ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలకు కష్ట కాలంలో పార్టీ అది నాయకత్వం అండగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఏమి ఆశిస్తున్నారో అది చేయకుండా.. అధికార, ప్రతిపక్ష పార్టీలు మాటల యుద్ధం చేసుకుంటున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జీబీఆర్ ( గువ్వల బాలరాజు) రూ. 100 కోట్లకు అమ్ముడు పోలేదని స్పష్టం చేశారు.గువ్వల బాలరాజు అంటేనే ఒక సెన్సేషన్..జీబీఆర్ ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడకూడదంటే ఒప్పుకోడంటూ తన అభిప్రాయాన్ని ఈ సందర్భంగా కుండ బద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఏం ఆదేశిస్తే అదే తాను చేశానని చెప్పుకొచ్చారు. పేదరిక నిర్మూలన.. ప్రజల పక్షమే తన పంతమని పేర్కొన్నారు. తనకు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అది నాయకత్వం నుంచి పిలుపు వచ్చిందన్నారు. కానీ తన వాయిస్ ప్రజల పక్షాన బతికి ఉండాలంటే.. స్వేచ్ఛ ఉన్న పార్టీ తనకు కావాలని పేర్కొన్నారు. తొందరలో తన దారి ఏమిటో నిర్ణయిస్తానని స్పష్టం చేశారు. తనతో కలిసి రావాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు.భారత రాష్ట్ర సమితికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆగస్ట్ 4వ తేదీ అంటే సోమవారం రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు పంపారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట

2 లో

## చరిత్ర సృష్టించిన అమిత్ షా..



హోంమంత్రి అమిత్ షా కొత్త రికార్డు సృష్టించారు. కేంద్ర హోంమంత్రిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా నిలిచారు. 2,258 రోజులు హోంమంత్రిగా పనిచేసిన అమిత్ షా, బీజేపీ సీనియర్ నాయకుడు లాల్ కృష్ణ అద్వానీ రికార్డును బద్దలు కొట్టారు. అత్యంత ఎక్కువ కాలం పనిచేసిన కేంద్ర హోంమంత్రిగా నిలిచారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో రెండవసారి ఆయన మే 30, 2019న పదవీ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం (ఆగస్టు 5)

2 లో

# బీసీ రిజర్వేషన్లతో బీజేపీకి సంబంధం లేదు.

డ్రామాలు ఆడుతున్నారు తప్ప.. సీఎం రేవంత్‌కు బీసీలకు సాధికారత కల్పించే విషయంలో చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. తెలంగాణలో ధర్నా చేస్తే.. ఎవరూ పట్టించుకోరని.. ఢిల్లీకి వచ్చి పగటివేషాలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎవరు అధికారంలో ఉన్నా.. మజ్లిస్ పార్టీ చెప్పినట్లు పనిచేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారికంగా 10% ముస్లింలను బీసీల్లో చేర్చి 42% రిజర్వేషన్ అమలు చేస్తే.. బీసీలకు రాజ్యాధికారం కష్టమేననేది తెలంగాణ సమాజానికి అర్థమైందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్లను బీజేపీ అంగీకరించదని తేల్చి చెప్పారు. దేశంలో మోదీ నేతృత్వంలో ప్రజలకు సుస్థిరమైన పాలన అందుతోందని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# బీఆర్ఎస్‌పై బాలరాజు సంచలన వ్యాఖ్యలు

నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా బాలరాజు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆ పదవికి సైతం ఆయన రాజీనామా చేశారు.

గుడ్ బై.. ఎందుకంటే..భారత రాష్ట్ర సమితికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆగస్ట్ 4వ తేదీ అంటే సోమవారం రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు పంపారు. ఆ లేఖలో ఆయన కీలక విషయాలను ప్రస్తావించారు. పార్టీకి కు రాజీనామా నిర్ణయం అంత ఈజీగా తీసుకున్నది కాదన్నారు. ఎంతో ఆలోచించి.. ఎన్నో విషయాలను పరిగణలోకి తీసుకుని అనంతరం బాధతో పార్టీని వీడుతున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే గత రెండు దశాబ్దాలుగా కేసీఆర్ నాయకత్వంలో పని చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఆ సమయంలో తాను ఎన్నో విషయాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. కేసీఆర్ వల్లే తాను ఈ స్థాయికి వచ్చానని స్పష్టం చేశారు. కష్ట సమయంలో పార్టీని వీడడం బాధగా ఉన్నా.. భవిష్యత్తు కోసం తప్పడం లేదంటూ ఆ లేఖలో గువ్వల బాలరాజు వివరించారు.రెండు సార్లు ఎమ్మెల్యేగా..మరోవైపు.. గువ్వల బాలరాజు ఆడియో అంటూ ఒక కథనం మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అదీకాక మరికొద్ది రోజుల్లో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకోనున్నారన ప్రచారం సాగుతోంది. ఆయనతో పార్టీ బీఆర్ఎస్ పార్టీని వీడిన మాజీ ఎమ్మెల్యేలు ఇద్దరు సైతం గువ్వల బాలరాజు బాటలోనే నడవనున్నారనే ఒక చర్చ సైతం సాగుతోంది. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా బాలరాజు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆ పదవికి సైతం ఆయన రాజీనామా చేశారు.

# కాంగ్రెస్ పై కవిత విసుర్లు...

కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతేనే విచిత్రమని ఎద్దేవా చేశారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, అన్ని పార్టీల నాయకులకు లేఖలు రాయాలని సూచించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లాలనీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు

# చరిత్ర సృష్టించిన అమిత్ షా..

జరిగిన నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (%చీణూ%) పార్లమెంటరీ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హోంమంత్రిని ప్రశంసించారు. ప్రధాని మోదీ ప్రభుత్వంలో రెండవసారి అమిత్ షా హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.హోంమంత్రి అమిత్ షా పదవీకాలంలో ఈ ముఖ్యమైన మైలురాయి ఆగస్టు 5న జరిగింది. 2019లో జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక హోదాపై పార్లమెంటులో ఆర్టికల్ 370ని రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించిన రోజు ఇది. దీంతో పాటు, అమిత్ షా తన పదవీకాలంలో అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఆయన చేసిన ప్రకటనలు, ప్రతిపక్షాలకు తగిన సమాధానాలు కూడా ఆయన సాధించిన విజయాలలో ఉన్నాయి.ఇప్పటి వరకు హోంమంత్రిగా అత్యధిక కాలం పనిచేసిన రికార్డు భారతీయ జనతా పార్టీ నాయకుడు లాల్ కృష్ణ అద్వానీ పేరిట ఉంది. కాంగ్రెస్ నాయకుడు గోవింద్ బల్లభ్ పంత్ మూడవ స్థానంలో ఉన్నారు. అద్వానీ మార్చి 19, 1998 నుండి మే 22, 2004 వరకు ఈ పదవిలో 2,256 రోజుల పాటు కొనసాగారు. కాంగ్రెస్ నేత గోవింద్ బల్లభ్ పంత్ జనవరి 10, 1955 నుండి మార్చి 7, 1961 వరకు మొత్తం 6 సంవత్సరాల 56 రోజులు హోంమంత్రిగా కొనసాగారు. అదే సమయంలో వారిద్దరినీ కాదని, మే 30, 2019 నుండి ఆ పదవిలో ఉన్న అమిత్ షా ఆగస్టు 4, 2025న తన 2,258 రోజులను పూర్తి చేసుకున్నారు.అమిత్‌షాకు పవన్ కల్యాణ్ అభినందనలు

కేంద్ర హోంమంత్రిగా రికార్డు సృష్టించిన అమిత్ షాకు దేశవ్యాప్తంగా నేతలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అమిత్ షాకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. "భారతదేశ హోంమంత్రిగా 2,559 రోజులు అంకితభావం, విశిష్టతతో దేశానికి సేవ చేసిన కేంద్ర హోంమత్రి అమిత్ షాకి హృదయపూర్వక అభినందనలు.140 కోట్లకు పైగా జనాభా కలిగిన విశాలమైన భారతదేశంలో అంతర్గత భద్రతను నిర్ధారించడం చాలా సవాళ్లతో కూడిన బాధ్యత. ఆయన అచంచలమైన నిబద్ధత, దృఢమైన, సకాలంలో నిర్ణయాలు, యుద్ధ ప్రాతిపదికన తీసుకునే విధానం భారతదేశాన్ని బలమైన, సురక్షితమైన దేశంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాయన్నారు. దేశంలో శాంతిభద్రతలను కాపాడటానికి, సేవ చేయడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాలలో ఆయన విజయం సాధించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. దేశ భద్రతను ఇంత సమర్థుల చేతుల్లో ఉంచినందుకు బీజేపీ నాయకత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు" అంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాసుకొచ్చారు.

# ఢిల్లీలో టీపీసీసీ అధ్యక్షుడి తో కాంగ్రెస్ నేత గడ్డం రవికుమార్



**ఉప్పల్, ఆగస్టు 6 ( నమస్తే హైదరాబాద్)** ఢిల్లీలో టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ తో సెల్ఫీ దిగిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి

# పుట్టిన పిల్లలకు వెంటనే ముర్రుపాలు అందించాలి

**శిశువుకు డబ్బా పాలు కాకుండా తల్లిపాలతోనే ఆరోగ్యం**

**ఆరు నెలల పాటు బిడ్డకు తల్లిపాలు అందించాలి**

**ప్రధానోపాధ్యాయులు బింగి శ్రీనివాస్**

**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 06)**పుట్టిన పిల్లలకు వెంటనే ముర్రుపాలు అందించాలని తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమైనవి అని ప్రధానోపాధ్యాయుడు బింగి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పసునూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. శిశువుకు డబ్బాపాలు కాకుండా తల్లి పాలతోనే ఆరోగ్యమన్నారు. పుట్టిన పిల్లలకు వెంటనే ముర్రుపాలు అందించాలని, ముర్రుపాలల్లో వ్యాది నిరోధక శక్తి అధికంగా ఉంటుందని అన్నారు. తల్లిపాలల్లో అన్ని రకాల పోషకాలు ఉంటాయని, ఆరు నెలల పాటు బిడ్డకు తల్లిపాలు అందించాలని సూచించారు. తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు అందించి, వ్యాదుల భారిన పడకుండా కాపాడుతాయన్నారు. తల్లి పాలు పట్టడం వల్ల రొమ్ము క్యాన్సర్, రక్తహీనత రావన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నల్లగంటి రమాదేవి, మల్లేపాక మంజుల,



పంచాయతీ కార్యదర్శి నజీర్, ఉపాధ్యాయులు పద్మ, భాగ్యలక్ష్మి, ఆశ కార్యకర్త సుశీల, ఆయాలు జయమ్మ, సునీత, గర్భిణీలు, బాలింతలు పొదిల సరిత, పవిత్ర, నరాల రేవతి, చింతల మౌనిక, కుంభం అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక వాడుతున్నాం

**మరోసారి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణ చేస్తే సహించలేదు**

**బిఆర్ఎస్ పార్టీ నాయకులకు హెచ్చరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**




**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు,విజయ డైరీ జిల్లా చైర్మన్ కాసారాపు ధర్మారెడ్డి , మండల బీసీ సెల్ అధ్యక్షుడు కడబోయిన గణేష్, ఓడపల్లి రవి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి రాజుల రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏదైతే మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇసుక విషయంలో ధర్నా చేశారు. ఒక్కసారి బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ పార్టీ ఇష్టారాజ్యంగా ఇసుక తరలించారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక తీసుకుంటే అడ్డగోలుగా పోతుందని చెప్పడం సరికాదని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక పోతున్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవరుప్పుల మండలంలో 466 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే యశస్విని రెడ్డిది అన్నారు అందులో 380 ఇండ్లకు భూమి పూజ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే వారికి ఒక ఇంటికి 12 ట్రాక్టర్ల ఇసుకను మూడు విడతల్లో అందజేసేందుకు తాసిల్దార్ ఒక ప్రణాళిక ప్రకారం లబ్ధిదారులకు అందజేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పుడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు చెక్ డ్యాములు కాంట్రాక్టర్లకు అప్ప చెప్పారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడేటప్పుడు ఒక్కసారి ఆలోచించుకొని మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటికి సౌభాగ్యం అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని గుర్తుపెట్టుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగారి ఉమేష్ కుమార్, పారుపల్లి శ్రీను, దామర అనిల్, దుద్దుల సత్తయ్య, దౌపటి రవి, తీగల వెంకన్న, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .

# కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ని మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ

**వరంగల్ ,ఆగస్టు 6 (నమస్తే హైదరాబాద్ ):** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలు, కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధరించాలంటూ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం కేంద్ర పర్యాట, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నీ కలిసి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ఆలయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ఎంపీ వివరించారు. ఆలయ పునరుద్ధరణతో స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. ప్రధాన ఆలయాలకు కేటాయించాల్సిన నిధుల వివరాలను కూడా కేంద్ర మంత్రికి అందజేశారు. అందులో భాగంగా వరంగల్ వేయి స్తంభాల ఆలయంలోని కల్యాణ మండపం మరమ్మతులు, విగ్రహ ప్రతిష్టాపన, పార్కింగ్ మరియు శౌచాలయాల కోసం 75 కోట్లు. శ్రీ భద్రకాళి ఆలయంలోని మహా మండపం పునర్నిర్మాణం, పర్యాటక సదుపాయాల కోసం 100 కోట్లు. చిల్పూర్ లోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం (తెలంగాణ తిరుపతి) లోని భక్తుల వసతి గదులు, కొండపైకి రవాణా మార్గం కోసం 9.97 కోట్లు. భూపాలపల్లి జిల్లాలోని నపాక ఆలయం, కోటగుళ్లు, రెడ్డి గుడి ప్రత్యేక శిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని కోరారు. అలాగే వరంగల్ కోటలో ఉన్న 14 ఆలయాలకు పునరుద్ధరణ పనులకు విధులు కేటాయించాలని ఎంపీ కేంద్రమంత్రి కోరారు. మొత్తం 185 కోట్లతో ఆలయాల పునరుద్ధరణ పనులు చేపడితే వరంగల్ నగరం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ద పడుతుందని



తెలియజేశారు.
వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వరంగల్ ప్రాచీన ఆలయాలను ప్రసాద్ పథకం లో చేర్చనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఎమ్మెల్యేలు కేంద్రమంత్రకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** వర్షాకాలంలో విజృంభించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు. బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని వేంకటాద్రి నగర్ లో శానిటేషన్ ఎంటామాలజి అధికారులతో కలిసి కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాన్‌సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రభలుతాయన్నారు. వీటి నివారణ కోసం ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రోడ్లపై కాలనీలో ఖాళీ స్థలాల్లో చెత్తను వేయకుండా స్వచ్ఛ పారిశుద్ధ్య ఆటోలలో చెత్తను వేయాలని ప్రజలను కోరారు..దోమల నివారణకు ఇళ్లలో చెట్ల కుండీలు వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవాలని కాలనీ లోని కాళీ ప్రదేశంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అన్నారు.

# వేలేరు మండలం, పీచర గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**వేలేరు(నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో మల్లిక రెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచి ఏలురి వీరయ్య మాక రవీందర్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్ల తిరుపతి వేలేరు మండల అధికార ప్రతినిధి మారబోయిన రాజు మాజీ మండలు అధ్యక్షులు నర్సింగరావు వేలేరు మండల ఇన్చార్జి భూపతి రాజు మెరుగు ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ సంపత్ కొయ్యడ మహేందర్ గోవిందు సురేష్ పాల్గొన్నారు



# పనులను వేగవంతంగా పూర్తి చేయాలి: కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు నుండి చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు వరకు నూతనంగా వరద నీటి కాలువ నిర్మాణం చేపట్టబోయే పరిసర ప్రాంతాలను ఎస్ ఎన్ డి పి అధికారులు, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డితో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పటేల్ చెరువు నుండి గంగారం చెరువు వరకు, వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కోసం వరద నీటి కాల్వ నిర్మాణం చేపట్టబోయే పరిసర ప్రాంతాలను ఎస్ఎన్డిపి అధికారులతో కలసి పరిశీలించడం జరిగిందని, వరద నీటి కాలువ నిర్మాణం పనులను త్వరలో ప్రారంభించి పూర్తిచేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని, పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఎస్ఎన్డిపి డిఈ ధీరజ్, స్థానిక నాయకులు సందీప్ రెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ 91 వ జయంతి వేడుకలు



**కాజిపేట్ ఆగస్టు 6 నమస్తే హైదరాబాద్** కాజిపేట్ చౌరస్తా లో బి. ఆర్. యస్ పార్టీ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొపెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం జరిగింది జయశంకర్ సార్ భారీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించి అనంతరం కేక్ కటింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా బి ఆర్ యస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ సుంచు కృష్ణ గబ్బేట శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు.అంతకు ముందు 1952 లో జయశంకర్ సార్ నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నాడు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన 1954 లో ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చాడు. కే.సీ.ఆర్‌కు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించాడు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడు.

పుట్టుక మీది.. చావు మీది.. బ్రతుకంతా తెలంగాణది.అని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారబోసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మా ఘన నివాళులు. తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి జయశంకర్ సార్ చేసిన కృషి అనిర్వచనీయం. స్వరాష్ట్ర సాధనలో ఒక దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమైనది. వారి స్ఫూర్తి మరిచిపోలేనిది. సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్ర పోరాటం.. తెలంగాణ ప్రగతి ప్రస్థానం. జోహార్ జయశంకర్ సార్!' అంటూ నినాదాలు చెశారు ఇంక ఈ కార్యక్రమం లోలి బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్ కుమ్మరి కోటిలింగం ఎండి అఫ్జల్ తేలు సారంగపాణి ఎండి హుస్సేన్ ఎండి సోనీ కొండ్ర శంకర్ బిక్షపతి బరిగెల వినయ్ మహమూద్ దువ్వ నరేష్ కాలేశ్వరం శ్రీకాంత్ గబ్బెట కరుణ్ ( సిద్దు ) మర్యాలా కృష్ణ ఎండి మతిన్ నయీమ్ జుబేర్ బొల్లి కొండ యాదగిరి బండి చందర్ పడిదెల శేఖర్ కుమ్మరి శ్రీనివాస్ మండల సుబ్బు పర్లపెల్లి రాజేష్ భరబరి శ్రీకాంత్ రావుల దయ సాగర్ తదితరులు పాల్గొన్నారు

# డోయన్స్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయన్స్ కాలనీలో ముంపు సమస్య పరిష్కారానికి నూతనంగా చేపట్టబోయే వరద నీటి కాలువ నిర్మాణం పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డోయన్స్ కాలనీ ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన వర్షకాలంలో చెరువు నిండి లోతట్టు కాలనీలు ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని , దీనికి శాశ్వత పరిష్కారంగా ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి, వరద నీటి కాలువ నిర్మాణం పనులను త్వరలోనే చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని తెలిపారు. వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ శిరీష , డీఈ ఆనంద్, నాయకులు మారబోయిన రాజు యాదవ్ , ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, డోయన్స్ కాలనీ వాసులు



లింగారెడ్డి, నర్సింహ రెడ్డి, ప్రకాష్, రామకృష్ణ, అనంత రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఘన నివాళులు అర్పించిన.. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు.కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన జయశంకర్ సార్ మహానీయుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమాల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కొట్లాడిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గోవింద్ చారి, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, నటరాజ్ గుప్త, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, మాధవ హిల్స్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, శేఖర్, రమణ, శ్రీనివాస్, సుభాష్ రాథోడ్, కుటుంబరావు, నర్సింహా, సత్యనారాయణ, మహేష్ చారి, అశోక్, మహేందర్ సింగ్, నవీన్, నరేందర్, సుధాకర్ చారి, వెంకట్ రాములు, సుగుణరావు, మోహన్ రావు, కుమార్ మహిళలు కళ్యాణి, లక్ష్మి, ఫాతిమ తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్‌నగర్‌లో పది రోజుల్లో తారు రోడ్డు నిర్మాణ పనులపై హామీ

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ సూచనలతో జిహెచ్ఎంసి డీసీకి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు గాదె శివ చౌదరి, లక్ష్మయ్యలు.కూకట్ పల్లి కె పి హెచ్ బి 114వ డివిజన్ గోపాల్‌నగర్‌లో పాడైపోయిన 40 ఫీట్ల రోడ్డు సమస్యకు త్వరలో పరిష్కారం దొరకనుంది. గత కొన్ని నెలలుగా ఈ ప్రధాన రహదారి గుంతలు, మట్టి, మురికితో పూర్తిగా దెబ్బతిని స్థానికుల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిస్తోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. అనేకసార్లు రెండు చక్రాల వాహనాలు జారిపడి ప్రమాదాలు జరగడంతో కాలనీవాసులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సమస్యపై కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువనేత గాదె శివ చౌదరి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులకు సూచించారు. ఆయన సూచన మేరకు కాంగ్రెస్ యువనేత గాదె శివ చౌదరి, సీనియర్ నాయకుడు లక్ష్మయ్య మంగళవారం జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ నాయక్‌ను స్వయంగా కలిసి పరిస్థితిని వివరించారు.గోపాల్‌నగర్ 40 ఫీట్ల రహదారిని పూర్తిగా కొత్తగా నిర్మించాల్సిన అవసరం ఉందని వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ నాయక్, వర్షాలు తగ్గిన వెంటనే పది రోజుల్లో రోడ్డు నిర్మాణ



పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, కాలనీలో తరచూ జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఇప్పటికే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త రహదారి నిర్మాణంపై హామీ రావడంతో గోపాల్‌నగర్ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు తీసుకున్న చొరవకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ ఆగస్ట్ 6(నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో గురువారం (07.08.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, యమనంపేట్ అండ్ ఘనపూర్ ఇండస్ట్రియల్ ఏరియా. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో రాఖీ పండుగ సంబరాలు



**ఘట్కేసర్ ఆగస్టు 6 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కొమ్మిడి శోభా దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ హెచ్ ఓ బాలస్వామికి రాఖీ కట్టి పండగ శుభాకాంక్షలు తెలిపిన మాధవి, స్వప్న, నాగరాణి, సంధ్యారాణి. ఈ కార్యక్రమంలో బిజెపి వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతూ పట్టుబడ్డ వ్యక్తి నీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు



ఘట్కేసర్ ఆగస్ట్ 6 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి ఘట్కేసర్ లోని గాంధీ నగర్ లో పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా తేదీ 5.08.2025 మంగళవారం రోజు సాయంత్రం ఒక వ్యక్తి బ్యాగుతో అనుమానాస్పదంగా తిరుగుతూ పోలీస్ సిబ్బందిని చూసి పారిపోతుండగా ఆ వ్యక్తిని పట్టుకొని విచారించగా తన పేరు షేక్ షాహిద్, తండ్రి కలీం, ఘట్కేసర్ నివాసి అని తెలియపరిచడు, అతన్ని పూర్తిగా విచారించగా తనకు గంజాయి పీల్చే అలవాటు ఉందని మరియు అమ్మే అలవాటు కూడా ఉందని నేరం ఒప్పుకున్నాడు. అతని నుండి గంజాను మరియు సెల్ ఫోనును స్వాధీనం చేసుకొని దర్యాప్తులో భాగంగా బుధవారం రోజు రిమాండ్ కు తరలించడం జరిగినదని పోలీసులు తెలిపారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలంలోని సిత్య తండా గ్రామాల్లోని అంగన్ వాడి కేంద్రంలో గర్భిణులు బాలింతలకు అవగాహన కల్పించిన అంగన్వాడి టీచర్ మంగమ్మ. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలనేదే వారత్సవాల ఉద్దేశం. అమ్మ పాలు అమృతం నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దో హదపడతాయి. ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయి. తల్లిపాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయి. అవి శిశు వు పెరుగుదలకు ఉపకరిస్తాయి. అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే ఆపోహాలు వీడి తప్పకుండా బిడ్డకు పాలు పట్టించాలి పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపే ముర్రుపాలు పట్టిస్తే సహజ రోగ నిరోధక శక్తి కలిగేలా చేస్తాయి. ఈ కార్యక్రమంలోలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ సీఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన చిన్నపాక సంజయ్ కుమార్



**ఘాట్ కేసర్ ఆగస్ట్ 06 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐ బాలస్వామిని బుధవారం ఘట్కేసర్ మండలం ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ సెక్రెటరీ చిన్నపాక సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సంజయ్ కుమార్ తో పాటు కమిటీ సభ్యులు రత్న సంపత్, చిర్ర బాల రత్నం, నర్సింగ్ రావు, విజయ్ కుమార్ పాల్గొన్నారు

## వెహికల్ చెకింగ్ లో పాల్గొన్న ఏసిపి చక్రపాణి




**పోచారం ఆగస్టు 6 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటపురం గ్రామం కమాన్ సమీపంలో సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు మల్కాజ్గిరి డివిజన్ ఏసిపి ఎస్ చక్రపాణి ఆధ్వర్యంలో పోచారం ఐటిసి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ బి రాజు మరియు వారి సిబ్బందితో కలిసి ముందస్తు ఎలాంటి నేరం జరగకుండా చూడడానికి నేర నివారణల చర్యల్లో భాగంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది.

## వెహికల్ చెకింగ్ మరియు డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం లో పాల్గొన్న ఎస్ హెచ్ ఓ బాలస్వామి




**ఘట్కేసర్ ఆగస్ట్ 6 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని నారాయణ గార్డెన్స్ వద్ద ఎస్ హెచ్ ఓ బాలస్వామి ఆధ్వర్యంలో డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం, మరియు వెహికల్ చెకింగ్ నిర్వహించడం జరిగింది. బాల స్వామి మాట్లాడుతూ పిల్లలను డ్రగ్స్ కి దూరంగా ఉండేలా తల్లితండ్రులు అన్ని గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ మొబైల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి, తన ఇద్దరు పిల్లల తో మిస్సింగ్



**ఘట్కేసర్ ఆగస్టు 6 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని లక్కీ వైన్స్ వెనకాల నివాసం ఉంటున్న బండి సుబ్బలక్ష్మి, భర్త రంగారావు (34). తన భర్తతో రోజు గొడవలు జరుగుతుండడంతో విసిగి తన ఇద్దరు పిల్లలు వికాస్ (12), తులసి (11) తో ఉదయం 6 గంటలకు ఇంట్లో చెప్పకుండా వెళ్లారని, చుట్టుపక్కల వెతికిన ఎలాంటి ఆచూకీ దొరకపోవడంతో, ఫోన్ చేయడానికి చూడగా స్విచ్ ఆఫ్ వస్తున్నాడంతో బండి సుబ్బలక్ష్మి అక్క అయిన పిండి గంగాభవాని మిస్సింగ్ కంప్లైంట్ ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో ఇవ్వడం జరిగింది. పోలీసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ ఫోటోలో ఉన్న వ్యక్తులు ఎవరికైనా కనిపిస్తే ఎస్ హెచ్ ఓ 8712662178, ఎస్సై ఘట్కేసర్ 8712662184 కి తెలియజేయగలరు.

## బిఆర్ఎస్ పార్టీకి, సహకార సంఘం డైరెక్టర్ గా రాజీనామా చేసిన చందుపట్ల ధర్మ రెడ్డి



**ఘట్కేసర్ ఆగస్టు 6 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఏదులాబాద్ గ్రామానికి చెందిన చందుపట్ల ధర్మారెడ్డి సభాముఖంగా తన వ్యక్తిగత కారణాలతో బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఘట్కేసర్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ పదవికి రాజీనామా చేస్తున్నట్టుగా తెలిపారు. తన రాజీనామాను పార్టీ మండల అధ్యక్షుడుకి ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాన్షత్తు 1998 నుంచి తెలంగాణ ఉద్యమంలో పనిచేసి, టిఆర్ఎస్ పార్టీలో 2010 నుండి పనిచేస్తూ అనంతరం బిఆర్ఎస్ పార్టీగా మారిన అత్యంత క్రియాశీలకంగా పని చేసిన సంగతి మండల ప్రజలకు తెలిసిందే, నా ఎదుగుదలకు సహకరించిన మేడ్చల్ మల్లారెడ్డినీ జీవితాంతం మర్చిపోలేను అన్నాడు, ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీల్లో చేరను సామాజిక కార్యకర్తగా ప్రజల కష్టసుఖాల్లో పాల్గొంటారని అన్నారు. చివరగా ప్రజా సంక్షేమం కోసం ఇతర పార్టీల నేతలను విమర్శించానే తప్ప వ్యక్తిగతంగా ఎవరిపైన కక్ష లేదని అని అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన పోరాటం మరువలేనిది

### మండల విద్యాధికారి వాసం ప్రభాకర్



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 06)**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన పోరాటం మరువలేనిదని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు.మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఊరూరా తెలంగాణ నినాదాన్ని విశ్వవ్యాప్తం చేశారని,జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో ఉద్యమ స్వరూపాన్ని వివరించారని అన్నారు.తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ప్రజల ముందుంచి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించారని తెలియచేశారు. మా వనరులు మాకు ఉన్నాయి, మా వనరులపై మాకు పూర్తి అధికారం కావాలి అని నొక్కి వక్కాణించారు. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలె, మా రాష్ట్రం మాకు కావాలి అంటూ విన్నవించారని ఆయన యొక్క ఉద్యమ ప్రస్థానాన్ని కొనియాడారు. జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు హరిప్రసాద్, స్వామిగౌడ్, ఎల్ డిఏ వెంకటేశ్వర్లు, ఐఈఆర్పి భాష, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సునీత తదితరులు పాల్గొన్నారు

## గద్దర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ



**ఉప్పల్, ఆగస్టు 6( నమస్తే హైదరాబాద్):** ప్రజాయుద్ధ నౌక కామ్రేడ్ గద్దర్ అన్న రెండో వర్ధంతి సందర్భంగా నెహ్రూ నగర్ రామంతపూర్ నందు ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గద్దర్ జీవితం పేద ప్రజలకే అంకితం చేస్తూ చివరి వరకు పోరాడిన వ్యక్తి .ఆయన మంచి కళాకారుడు. పాటల రూపంలో అనేక రకాల విషయాలు తెలియజేసి ప్రజలను చైతన్యవంతంగా మార్చినవాడు .ఆయన పాటే ఒక తూటా. పాటల రూపంలో ప్రజలకు తెలియజేసేవారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన వర్ధంతిని నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది .అంతే కాకుండా గద్దర్ పేరుతో సినిమా రంగంలో అవార్డు లు ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. ఆయన లేకపోయినప్పటికీ పాటల రూపంలో ప్రజల్లో ఎప్పుడు బ్రతికే ఉంటారని , ఆయన ఆశయాల అనుగుణంగా మేము ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శ్రీనివాస్, భీష్మాచారి గుంటోజు,ఆనందా చారి, కోటేశ్వర్, మునగాల మహేష్, వంశీ మాసగల, గోసుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జయశంకర్ సార్ జయంతి






**ఉప్పల్, ఆగస్టు 6 ( నమస్తే హైదరాబాద్ ):**ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం సామాజికశాస్త్రాలు, తెలుగు విభాగం తరపున ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, అధ్యాపకులు వారి చిత్రపటానికి పుష్పమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసి ప్రజల గుండెల్లో ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా, తెలంగాణ సిద్ధాంతకర్తగా నిలిచిపోయిన ఆచార్యులు శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ అని ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ కీర్తించారు. ప్రజా గాయకుడు, విప్లవ గీత రచయిత, తెలంగాణ ప్రజా యుద్ధనౌక గద్దర్ గారి వర్ధంతి సందర్భంగా వారికి నివాళు లు అర్పిస్తూ వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో విద్యార్థులు హేమలత (బికాం) లక్ష్మి (బిఏ) , బి.సాయి (బిఏ). వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, అధ్యాపకులు డా.ఎన్ రాజశ్రీ, పి.విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ పిఓ జె. విశ్వనాథ్ కుమార్, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.ఎన్ యమునా రాణి, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్, డా.పి.వెంకటేశ్వర్లు, స్రవంతి, విజయలక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకల్లో తెలంగాణ ఉద్యమకారుడు వేముల చిన్న





**ఉప్పల్, ఆగస్టు 6 ( నమస్తే హైదరాబాద్ ):** నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల హృదయాలలో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తి ప్రదాత ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు గోపు సదనంద్, వేముల చిన్న, సంపత్ రావు, శివ, గుప్తా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేముల చిన్న మాట్లాడుతూ జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. సిద్ధాంతకర్త జయశంకర్ సార్ ఆశించిన తెలంగాణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.

## రంగు రాంచందర్ కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



**వేలేరు(నమస్తే హైదరాబాద్ ) :** వేలేరు మండలం, మల్లికుదుర్ల గ్రామంలో రంగు రాంచందర్ మరణించగా వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని పూలమాలవేసి సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

తెలంగాణ రాష్ట్రం తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజ్ లో ఘనంగా విద్యార్థుల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం




**ఉప్పల్, ఆగస్టు 6 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజ్ లో విద్యార్థుల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లెఫ్టినెంట్ కల్నల్ జిజేష్ కె.పి హాజరై, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతల పట్ల నిబద్ధత, నాయకత్వ గుణాలు విద్యార్థుల భవిష్యత్తును మెరిపిస్తాయని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కాలేజ్ కారస్పాండెంట్ రెవ. బ్రదర్ అరుణ్ ప్రకాష్ , డైరెక్టర్ రెవ. బ్రదర్ జాన్ , ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి లు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థుల నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ వారి ప్రేరణాత్మక మాటలు అందరిని ఉత్తేజితం చేశాయి. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నుకోబడిన ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, ఇతర విద్యార్థుల మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలను స్వీకరించారు. వారంతా నియమిత ప్రమాణం ద్వారా కాలేజీ ప్రగతికి కృషి చేస్తామన్న నిబద్ధతను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

## ఢిల్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ కాంగ్రెస్ శ్రేణులు

**ఉప్పల్, ఆగస్టు 6 ( నమస్తే హైదరాబాద్ ):** ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,జన్నంపల్లి వెంకటేశ్వర రెడ్డి, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తవిడిబోయిన గిరిబాబు, నాయకులు బోరంపేట కృష్ణ, సుర్వి మురళి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఢిల్లీలో కొనసాగుతున్న 42 శాతం రిజర్వేషన్ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు చేపడుతున్న కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఇచ్చేందుకే తాము ఢిల్లీ వచ్చినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అగ్ర నాయకులు అంతా పాల్గొంటున్న పాల్గొంటున్న నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటూ కార్యక్రమాల్ని విజయవంతం చేస్తున్నట్లు వెల్లడించారు.



## యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలని అనుక్షణం పరితపించిన మహనీయుడు -డాక్టర్ ప్రొఫెసర్ జయశంకర్




### ౦-కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్
### ౦-ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలే మా మార్గదర్శకం : కార్పొరేటర్ బన్నాల

**ఉప్పల్, ఆగస్టు 6 ( నమస్తే హైదరాబాద్ ):**
జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా పని చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఘన నివాళులు అర్పించారు.

చిల్కానగర్ చౌరస్తాలో విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ కె జయశంకర్ జయంతిని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆయన చిత్రపటానికి స్థానిక నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు, అసమానతలను ఎత్తిచూపుతూ, తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటీ వెలిగించిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు. వలస పాలకుల చెరలో బందీ అయిన తెలంగాణ తల్లి విముక్తి కోసం ఆయన తిరగని ప్రాంతం లేదని స్పష్టం చేశారు.

సమస్త వనరుల సిరుల మాగాణమైన తెలంగాణ యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలని ఆశించిన మహోన్నతుడని అన్నారు మలి దశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కి మార్గదర్శిగా.. సమస్త తెలంగాణకు మార్గనిర్దేశకుడిగా ఆయన చేసిన కృషి సదా స్మరణీయమని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను డా. జయశంకర్ దేశం మొత్తం ముందుంచిన మహోన్నతుడని అన్నారు.

ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, తెలంగాణకు సమగ్ర అభివృద్ధి తీసుకురావడమే ఆయనకు మనము అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రతాపరెడ్డి, జనార్దన్ రెడ్డి , బలరాం మేడ్చల్ జిల్లా సంఘం అధ్యక్షులు కృష్ణమాచారి, చిల్కానగర్ సంఘం అధ్యక్షులు సీతారామ చారి, అశోక్ చారి, ఎండి షఫీ, సదానంద్ చారి , సీతారామ చారి, నరసింహ చారి, లక్ష్మీనారాయణ చారి, నరసింహ చారి, రాజయ్య చారి, బాల చారి, ధనంజయ్ చారి,అశోక్ ముదిరాజ్, పాండు చారి, బ్రహ్మచారి, వీరాచారి, తిప్పరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి సతీమణి దుబ్బాక సుదేశ్నమ్మ మృతి



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 06)** మండల పరిధిలోని పసునూర్ గ్రామానికి చెందిన సీపీఐ (ఎంఎల్) ప్రతిఘటన రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి సతీమణి కామ్రేడ్ దుబ్బాక సుదేశ్నమ్మ (85) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి పీడిత తాడిత ప్రజల కొరకు, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం తన ఉన్నతమైన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుని ఉద్యోగానికి రాజీనామా చేసి, పసునూరు గ్రామానికి సర్పంచ్ గా సేవలందించి, సాయుధ పోరాటంలో 28 ఏళ్లు అజ్ఞాత జీవితం గడిపారు. దున్నేవానికే భూమి కావాలని కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి నిర్మించిన గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాన్ని మైదాన ప్రాంతంలో విస్తృత పరుస్తున్న సందర్భంలో బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరుడైనారు. కామ్రేడ్ సుదేశ్నమ్మ సంజీవరెడ్డి సహచరిగా పేద ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. తన భర్త కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ఉద్యమానికి తనవంతు సహకారం అందించారు.కామ్రేడ్ సుదేశ్నమ్మ మృతి పట్ల సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ తరపున విప్లవ జోహార్లు అర్పించారు.

## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బండి రమేష్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** :తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ ఉద్యమ చుక్కాని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం మూసాపేట్ లోని ఆయన విగ్రహానికి బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ భావజాలవ్యాప్తికి తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో రథసారథిగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన మహావ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, తూము మనోజ్, శివ చౌదరి, హరిప్రసాద్ ,రమణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి



**తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి ):** తిరుమలగిరి మండల తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం నాడు తెలంగాణ జాతిపిత జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి మండల తహసిల్దార్ హరిప్రసాద్ నాయబ్ తాసిల్దార్ ఎస్ కే జాన్ మమ్మద్ తో పాటు కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఉప్పల్ ముదిరాజ్ స్మశానవాటిక మరియు శాంతినగర్ కమ్యూనిటీ హాల్ రూ. 56 లక్షల నిధులు మంజూరు

### కమ్యూనిటీ హాల్, గ్రేవ్ యార్డ్ నిర్మాణాలకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన రజితాపరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్, ఆగస్టు 6 ( నమస్తే హైదరాబాద్):**ఉప్పల్ డివిజన్ ముదిరాజ్ స్మశానవాటిక కు శాంతినగర్ అభివృద్ధికి మరో సారి భారీగా నిధులు మంజూరు చేయించినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులకు కొరకు రూ.15 లక్షలు, ముదిరాజ్ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.31 లక్షల నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు. ఉప్పల్ ముదిరాజ్ సంఘం సభ్యులకు,శాంతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు.అందులో భాగంగానే ఉప్పల్ శాంతినగర్ కమ్యూనిటీ హాల్ మరియు ముదిరాజ్ శ్మశానవాటిక కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు. ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి కృష్ణ, ఈగ అంజయ్య ,
ఈగ లక్ష్మణ్,రాపాక వెంకటేష్, ఈగ సంతోష్ ,రాపాక నర్సింగ్, ఈగ బాబు,తలారి వెంకటేష్ ,ఈగ రాజేష్ ,మహంకాళి రాజు, తలారి జహంగీర్, తలారి విజయ్, కుక్కల విజయ్ ,తలారి వినయ్ పాల్గొన్నారు.

# అలరించినఒంగోలులో జరగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభల విజయవంతనికై ప్రారంభమైన ప్రజానాట్యమండలి కళాజాత ..

**కందుకూరులో ప్రజానాట్యమండలి కళాకారుడు పెంచలయ్య ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్లలో ఆలరించిన ప్రజానాట్యబండలి కళాకారుల డప్పు మో తలు విప్లవ గేయాలు నృత్యాలు నినాదాలు**

**100 సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి పునాది అందించిన కొత్త పట్టణంప్రకాశం జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమానికి అండ అలాంటి జిల్లాలో జరుగుతున్న మహాసభలను విజయవంతం చేయాలి సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాల కొండయ్య**

**ప్రస్తుత బూజువా ప్రభుత్వాలు చేస్తున్న మోసాలు కుట్రలను ఎదుర్కొంటున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు**

**నమస్తే హైదరాబాద్ :** 100 సంవత్సరాల ఉద్యమ చరిత్ర కలిగి స్వాతంత్రానికి ముందు తదుపరి భారతదేశంలోని పేద బలహీనవర్గ కార్మిక కర్షక రైతు కూలీ విద్యార్థి యువజన మహిళల హక్కుల సాధన సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని ఉద్యమాలతో ముందుకు సాగుతున్న సిపిఐ 25వ రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలో ఈనెల 20 నుండి 25 వరకు జరుగుతున్న సందర్భంలో దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి పునాది అయినా ప్రకాశం జిల్లాలోని కొత్త పట్టణం రాజకీయ పాఠశాల ప్రకాశం జిల్లాలో ఉన్న సందర్భంగా ఒంగోలులో మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో మహాసభల విజయవంతనికై ప్రజానాట్యమండలి కళాకారుడు పెంచలయ్య ప్రజానాట్యమండలి నాయకులు రామకృష్ణ ఆధ్వర్యంలో ఒంగోలులో ప్రారంభమైన ప్రజానాట్యమండలి కళాజాత బృందం కందుకూరు పట్టణానికి మంగళవారం చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజానాట్యమండలి కళాజాతకు ఘన స్వాగతం పలికారు అనంతరం ప్రజానాట్యమండలి కళాజాత బృందం పట్టణంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ ,ఆర్టీసీ బస్టాండ్, పామూరు రహదారిలో డప్పుల మోతతో విప్లవ గేయాలతో కోలాటంతో నినాదాలతో మళ్లీ కందుకూరులో ఎర్రసైన్యం వచ్చిందా అన్న విధంగా ప్రజలను అలరిస్తూ కమ్యూనిస్టులు అంటేనే ఈ విధంగా ఉంటారు ప్రజల కోసమే ఉద్యమిస్తారు కష్టపడతారు అన్న ఆలోచనలను ప్రజల్లో రేకెత్తించారు. ఈ సందర్భంగా సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాల కొండయ్య మాట్లాడుతూ అధికారంలో ఉన్న లేకున్నా నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ఉద్యమించిన ఘనచరిత్ర సిపిఐకే సొంతమని అన్నారు అలాంటి సిపిఐ జిల్లా మహాసభలు దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమానికి పునాది ఇచ్చిన కొత్త పట్టణం లాంటి గ్రామం ఉన్న ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో జరగటం మరల కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి దూదపడుతుందని అన్నారు అలాంటి మహాసభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత పేద రైతు కూలీలు విద్యార్థులపై ఉందని ఈనెల




23న ఒంగోలు నగరంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో 100 సంవత్సరాలుగా నిరంతరం నమ్మిన సిద్ధాంతం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా బూర్జువా ప్రభుత్వాల కుట్రలు కుతంత్రాలు ప్రజల కష్టాల గురించి నిరంతరం ఎర్రజెండా అండతో ఆలు పెరగని ఉద్యమాలు నిర్వహించి ప్రజల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ఉద్యమిస్తూ ప్రజలకు అండగా ఉందని అలాంటి ఎర్రజెండా మహాసభలు ఒంగోలు నగరంలో జరుగుతున్న సందర్భంలో విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆనందమోహన్ దుర్గాప్రసాద్ ఉప్పుటూరి మాధవరావు బాల బ్రహ్మాచారి కే రామ్మూర్తి కోటేశ్వరరావు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో నూతన రైల్వే లైన్ల ఏర్పాటుపై ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్న -




**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పూర్తిగాను రాష్ట్రం గుండా వెళ్ళే నూతన రైల్వే లైన్లు ఏర్పాటు, వాటి పొడవు, కేటాయించిన %-% వాడిన నిధులు, దీర్ఘకాల లైన్ల పూర్తి గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంటశ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి, అశ్విని వైశ్నవ్ సమాదానమిస్తూ %-%కేంద్రం - రాష్ట్రం 50:50 భాగస్వామ్యంతో 266 కి, మీ. పొడవుతో రూ.2,706 కోట్లు వ్యయంకాగల నూతన కడప %-% బెంగళూరు రైల్వే లైను నిర్మాణంలో వున్నదని, 2025 మార్చి నాటికి రూ.358.60 కోట్లు ఖర్చు చేయబడినదని తెలిపారు. రూ.1,353 కోట్లకు గాను, ఆంధ్రప్రదేశ్ రూ. 189.95 కోట్లు మాత్రం డిపాజిట్ చేసిందని, మిగతా మొత్తం డిపాజిట్ చేసిన వెంటనే పనులు జరుగునని తెలిపారు. 2021 జూన్ లో ఆంధ్రప్రదేశ్ సదరు లైనులో మార్పు కోరగా, ముద్దనూరు %-% పులివెందుల %-% ముదిగుబ్బ %-% సత్య సాయి ప్రశాంతి నిలయం %-% స్టేషన్ల తో 105 కి మీ. మంజూరుచేయబడినదని తెలిపారు. నూతన రైల్వే లైన్లు మంజూరనేది నిరంతర ప్రక్రియ అని, దానికి పలు అనుమతులు పొందవలసివుండునని తెలిపారు. రైల్వే లైన్లు పూర్తికావడం అనేది రాష్ట్రాలతో సంప్రతింపులు %-% అనుమతులు, భూ సేకరణ, అటవీ అనుమతులు, రాష్ట్రాల వాటాల డిపాజిట్, ప్రాజెక్టుల ప్రాధాన్యత, అడ్డంకుల తొలగింపు, చట్టబద్ధ అనుమతులు పొందడం, ఆ ప్రాంత భౌగోళిక %-% స్థలాకృతి పరిస్థితులు, ఆ ప్రాంత శాంతి భద్రతలు, ఆ ప్రాంత వాతావరణ పరిస్థితులు వంటి వాటిపై ఆధారపడి ఉండునని ఆయన్ తెలియజేశారు.

# షిరిడి నగర్ కాలనీ వాగు లో గుర్రపు డెక్కను పరిశీలించిన మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు

**వాగు నుండి గుర్రపు డెక్కను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ చరవాణిలో సంప్రదించిన ఎర్నేని**

**సాయి నగర్ కాలనీ వాసు లకు వరద ఇబ్బంది రాకుండా సమస్యను పరిష్కరిస్తా... మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు**





**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ పరిధిలోని షిరిడి నగర్ కాలనీవాసులకు వాగు నుండి ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తానని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. బుధవారం షిరిడి సాయి నగర్ కు వచ్చే వాగులో గుర్రపు డెక్కను ఆయన పరిశీలించి మాట్లాడారు. తమ్మర వాగు లో ఉన్న గుర్రపు డెక్క ఈ వాగులో వేయడం మూలంగానే గతంలో కూడా షిరిడి సాయి నగర్ వరద ముంపుకు గురైందని గుర్రపు డెక్కను తొలగించాలనీ ఆయన మున్సిపల్ కమిషనర్ రమాదేవితో చర్వాణిలో సమస్యను వివరించారు. మున్సిపల్ అధికారి రాజయ్య కు గుర్రపు డెక్కను తొలగించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. గుర్రపు డెక్క కారణంగా కాలనీ వాసులకు దుర్వాసనతో అనారోగ్యం కలుగుతుందని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు. కాలనీవాసులకు ఇబ్బందులు కలక్కుండా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణా రావు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హీరోషిమా డే సందర్భంగా మృతవీరులకు ఘన నివాళులు

**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆగస్టు ఆరో తేదీ అనగా నిన్న హిరోషిమా డే సందర్భంగా మృతవీరులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు బుధవారం ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.వీ. రమణ మాట్లాడుతూ 1945 వ సంవత్సరం ఆగస్ట్ ఆరో తేదీన జపాన్ లోని హిరోషిమా నగరంపై అమెరికా అను బాంబు ప్రయోగించిందని ఈ అనుభవం పేరు లిటిల్ బాయ్ అని తెలిపారు ఈ విస్ఫోటనంలో లక్షకు పైగా జపాన్ ప్రజలు మరణించారని జపాన్ దేశమంతా నాశనం అయిందని అన్నారు యుద్ధాలు మానవ వినాశనానికి దారి తీస్తాయని యుద్ధం వద్దు శాంతె ముద్దు అని విద్యార్థులతో ¯ౌరి రాజయ్య కు గుర్రపు డెక్కను తొలగించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. గుర్రపు డెక్క కారణంగా కాలనీ వాసులకు దుర్వాసనతో అనారోగ్యం కలుగుతుందని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు. తీసుకుం ప్లకార్డులు ప్రదర్శించారు అణు అస్త్రాల కన్నా , అన్న వస్త్రాలే మిన్న అని విద్యార్థుల చేత నినాదాలు చెప్పించారు శాంతియుత సహనంతో మానవళి మెలగాలని, విశ్వశాంతికి అందరూ సహకరించాలని తెలియజేశారు మానవ చరిత్రలో ఇది ఒక దుర్దినంగా మిగిలిందని చెప్పారు

# అంతిమ యాత్రలో జనాజా: డోరీ మోసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి




**నమస్తే హైదరాబాద్ :** ,పట్టణంలోని 10వ వార్డు కసాయివీధికి చెందిన ముస్లిం మత పెద్ద మౌలానా షేక్ గులాం రసూల్ అ హెూనారోగ్యంతో అకాల మరణం చెందారన్న విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం ఆయన భౌతిక ఖాయాన్ని దర్శించి నివాళులను అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అంతిమ యాత్రలో జనాజా: డోరీ మోశారు. కసాయి వీధిలోని మసీదు వద్ద నుండి వైకుంతపురంలోని స్మశానం వరకు వెంట వెళ్లి చివరి ఘట్టం పూర్తి అయ్యేవరకు ఉండి గులాం రసూల్ పై తనకున్న ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మందికి విద్యాబుద్దులు నేర్పిన వ్యక్తి రసూల్ అని, ఆయన లేని లోటు తీర్చలేనిదని తెలిపారు. ఆయన బాటలో అందరూ నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు




**నమస్తే హైదరాబాద్ :** ఆగస్టు1 నుండి 7 తేదీ.వరకు జరగనున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు మండలంలోని మాచయపాలెం సెక్టర్ వెంకటాయపాలెం గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7వ.తేదీ వరకు జరుగుతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ వనజ తెలిపారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వనజ మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు తల్లిపాల యొక్క ఆవశ్యకత గురించి బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని సూచించారు.ముర్రుపాలల్లో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని సూచించారు. తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.తల్లిపాలు ఇవ్వకపోవడం వలన కలిగే నష్టాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వెంకాయమ్మ , భవాని పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# నాలుగు గంటలసేపు కొలతలు ప్రకారం పని చేయాలి.. ఏపీడి శ్రీనివాసరావు

**నమస్తే హైదరాబాద్ :** ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులను నాలుగు గంటలసేపు కొలతలు ప్రకారం పనిచేయాలని ఏపిడి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని చేవూరులో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామికులు ఎండల ఎక్కువగా ఉండటం వలన ఉదయమునే పనిని చేసుకోవాలని సూచించారు. ఒకరి పేరుకు బదులు మరొకరు పనికి రావద్దని చెప్పారు. శ్రామికులు పనికి రానివారికి మాస్టర్లను వేయ వద్దనితెలిపారు. శ్రామికులు తమ వెంట మంచినీటిని తెచ్చుకోవాలని తెలియజేశారు. ఆయన వెంట సిబ్బంది, తదితరులు ఉన్నారు.










# ఒక రోజులో ఎన్ని అరటిపండ్లు తినాలి?



ఇంటర్నెట్ డెస్క్: రోజుకు ఎన్ని అరటిపండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? నిజానికి, అరటిపండు ఆరోగ్యానికి చాలా మంచిదని, దానిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని అంటారు. అయితే, ఒక రోజులో ఎన్ని అరటిపండ్లు తినాలి? ఎక్కువ అరటిపండ్లు తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయా? ఈ విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఒక వ్యక్తి ఒక రోజులో ఎన్ని అరటిపండ్లు తినాలో నిర్ణయించలేము. ఇది పూర్తిగా మీ క్యాలరీ, పోషక అవసరాలపై ఆధారపడి ఉంటుంది. హెల్త్‌లైన్ ప్రకారం, సాధారణంగా రోజుకు ఒకటి నుండి రెండు అరటిపండ్లు తినడం ఆరోగ్యకరమైన వ్యక్తులకు సురక్షితం. సమతుల్య పరిమాణంలో అరటిపండు తినడం ప్రయోజనకరంగా ఉంటుంది.రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది:

అరటిపండ్లలో లభించే ఫైబర్, పెక్టిన్ రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా ప్రోటీన్ లేదా కొవ్వు అధికంగా ఉండే ఆహారాలతో అరటిపండ్లను తింటే, డయాబెటిస్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

మలబద్ధకం నుండి ఉపశమనం:

అరటిపండు సహజ ఫైబర్‌కు మంచి మూలం, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అరటిపండులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండాల పనితీరుకు మద్దతు ఇస్తుంది. ఇందులో గుండెను ఆరోగ్యంగా ఉంచే యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి.

బరువు తగ్గడంలో సహాయపడుతుంది:

తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కారణంగా అరటిపండు చాలా సేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది తరచుగా ఆకలిని నివారిస్తుంది. బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. వ్యాయామానికి ముందు అరటిపండు తినడం ఉత్తమ ఎంపికగా పరిగణిస్తారు. ఎందుకంటే అందులో ఉండే కార్బోహైడ్రేట్లు, సహజ చక్కెర మీకు తక్షణ శక్తిని ఇస్తాయి. అరటిపండు తినడం వల్ల శరీరానికి శక్తినివ్వడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, గుండె ఆరోగ్యాన్ని కాపాడటం, ఎముకలను బలోపేతం చేయడం, విరేచనాల సమయంలో ఎలక్ట్రోలైట్‌లను తిరిగి నింపడం, అలాగే మెదడు పనితీరుకు సహాయపడే విటమిన్ బి6 వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, ఏదైనా ఒక ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వలన బరువు పెరగడం, పోషకాహార లోపాలు వంటి సమస్యలు రావచ్చుని, రోజుకు ఒకటి లేదా రెండు అరటిపండ్లు మితంగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..